# కేళీగోపాలమ్

మల్లాది రామకృష్ణశాస్త్రి



సంస్కృతి
గుంటూరు

# KELIGOPALAM

Edited by
**Dr. Yashoda Takore**

Published by
Sarraju Balachandar
**Samskruthi,** Guntur

Publication No. 11

First Print : **January 2020**

**ISBN: 978-81-929360-1-7**

Copies : **1000**

Cover Painting & Title Design
**Giridharlal Arasavelli**
97042 44344

Sole Distribution
**Sahithi Prachuranalu**
33-22-2, Chandram Building
C.R. Road, Chuttugunta, Vijayawada-4
Ph : 0866-2436642 / 43
sahithi.vja@gmail.com

DTP : R. Parameshwar

Layout : LPG - 9866016690

Printing
**Pragathi**
Hyderrabad

# క్రమణిక


| | | |
|---|---|---|
| తేజోమూర్తులు | వివికె రంగారావు | 5 |
| వివికె రంగారావుగారు | డాక్టర్ యశోదా ఠాకోర్ | 12 |

**శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి వ్రాసుకొన్న జావళీలు**

1. చూడుడీ జోడద్దముల పైని 19
2. నా తరమా 21
3. నే నిదురలేక 23
4. నా సామి రార నీకు మ్రొక్కేర 25
5. బోటిరో నను వాని గూర్చితే 27
6. అలసిపోతివయ్యో సామి 29
7. ఒక్కటే మాటన బలిమిని 31
8. ఈనాడు గూడెడు యేసతీపతులు 33
9. ఇల్లెరుంగక మరి 35
10. అడుగడుగున తొలగిపోవుటది 37
11. సొక్కియున్న వేళ 39
12. మాట లొక్కటింటికి 41
13. రాయబార మంపినాడ 43
14. నడిరేయి జామున 45
15. ఆ సరసుడు ప్రీతిజేసి పిలువగాను 47
16. అన్యాయముగ నేనపవాదుపాలైతి 49
17. ఏ మాటలాడిన 51
18. ఎందుకురా కోపము 53
19. గడియగడియ కిటువంటి 55
20. ఎంతని వేడిన 57
21. కరగి నేనిటులుండగా 59
22. ఇంతలోనె అలుగుటేలరా 61
23. అక్కట మరుపాయె 63
24. అత్తవారూరికి 65

25. ఏమి చోద్యమైన 67
26. ఇది న్యాయమా నీకు 69

**శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి కథలు**

1. ఆనందలహరి 75
2. ఆలాపన 94
3. ఏలేలో 107
4. గంగాలహరి 129
5. రవిచంద్రిక 148
6. వినవేడుక 167
హంసధ్వని — విఏకె రంగారావు 176

**విఏకె రంగారావు నాట్యగీతాలు**

గీటురాయి — డాక్టర్ అనుపమ కైలాశ్ 187
1. నిలచితి నీ నీడలోనే 193
2. వలపు పిలుపు 194
3. వేణుగోపాలుడు 195
4. శశిభూషణా! 196
5. మనోరమణా 197
6. మరుకేళి 198
7. ఆమె బోధన 199
8. అన్నీ నీవే 200
9. ప్రణయకలహం 201
10. ఆదియు అంతము 202
11. ఎక్కడున్నావు? 203
12. నే నిలువలేను! 204
13. విజయనగరం సానివారి వద్ద సేకరించిన పాటలు 205
14. వేగరావే డియర్ (కాకినాడ సానివారి పాట) 206
15. ఓఢ్ర సానుల పాటలు 207

❖ ❖ ❖

## 1. చూడుడీ జోడద్దముల పైని

ముఖారి - చాపు

పల్లవి : చూడుడీ జోడద్దములపైని సన్నంపు
చుక్కలు గనుపించెనే ॥చూడుడీ॥

అనుపల్లవి : వేడుక మదనసంగరమున నలసిన
జాడవలెనున్నది - జవ్వని వేడ్క ॥చూడుడీ॥

చరణము 1 : జక్కవపిట్టల చందమామకూన
లెక్కిన వగజూచితే చొక్కంపు
బంగారుకుండలపై కెంపు
చెక్కినట్లుగ నున్నదే - జవ్వని వేడ్క ॥చూడుడీ॥

చరణము 2 : మిక్కిలి చీకటిని
చిక్కుబడిన చందమామను గ్రమ్ముట జూచితే
మక్కువ తమ్మిపై ముసిరిన గండు
తుమ్మెదగుంపువలె నున్నదే ॥చూడుడీ॥

చరణము 3 : మట్టపల్లిసామి పగడంపుపై కెంపు
చెట్టు(?)న వగజూచితే
గుట్టుగ యీరేయి మదనభాండారము
కొల్లలైనట్లున్నదే ॥చూడుడీ॥

*తెలంగాణ రాష్ట్రం, నల్గొండ జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లి గ్రామంలో కృష్ణానది ఒడ్డున చెంచులక్ష్మి, రాజ్యలక్ష్మీ సమేతుడై నరసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ స్వామి 'అన్నాలయ్య'గా ప్రసిద్ధుడు. మట్టపల్లి క్షేత్రం పంచనారసింహ క్షేత్రాలలో ఒకటి. నారసింహోపాసకులు స్వర్గీయ అరిశెట్టి సాయిప్రసాద్ నరసింహస్వామి సాహిత్యాన్ని అతివేలంగా పోగుచేసారు. ఆయనవద్ద చూసిన మట్టపల్లి నరసింహుని భజనకీర్తనల పుస్తకంలో నాలుగైదు శృంగార కీర్తనలు కూడా ఉన్నాయి. ఈ జావళీ లోని 'మట్టపల్లిసామి' మట్టపల్లి గ్రామంలోని నరసింహుడే అయిఉండాలి.*

## 19. గడియగడియ కిటువంటి

దర్బారు - అట

పల్లవి : గడియగడియ కిటువంటి గారడములు తగునటమ్మ
పిలచిన మారాడడమ్మ అదియేమో కొమ్మ ॥గడియ॥

అనుపల్లవి : నుడువ తరముగాదె వాని నడతలు - నాతోడు సుమ్మ
విడిచిన ఇక దక్కడమ్మ - వీథికెక్కవలయునమ్మ ॥గడియ॥

చరణము 1 : కరుణమాని కనుల ఎదుట కాంతలతో సరసమాడ
గరిత యోర్వ వశమటమ్మ గట్టిగ వినవమ్మ
ఇరుగుపొరుగులమ్మలక్క లెంతొ చులకన సేతురమ్మ
పురుషుడె యీరీతిసేయ పరువిక ఎటు నిలుచునమ్మ ॥గడియ॥

చరణము 2 : ఏమో పోనీయనుచునునే నెంతయూరకున్న తాను
నామీదనె నేరమెంచి నాతో బలుకడమ్మ
సామదాన భేదదండ చతురోపాయములు జూపి
వేమరు నే నలసిసొలసి విహితమా యిదియంటినమ్మ ॥గడియ॥

చరణము 3 : ఆలుమగల యలుక తళుకుటద్దములపై పెసరగింజ
వలెనె నిలువదనుచు మీరు బలికెదరు గదమ్మ
వాలుగంటి యతడు యిందువచ్చి మాసమాయెను
తాలిమి యిక గలుగదమ్మ తప్పెవరిదొ తెలుపరమ్మ
॥గడియ॥

చరణము 4 : శ్రీమత్ ధరను వెలయు ఛత్రపురిని వెలయు జగన్మోహన
వరనాటకమునకు తా వరదుడైయుండెనమ్మ
సరసకళాభరితుడమ్మ - సంగీతలోలుడమ్మ
అరయగ నన్నేలడమ్మ అందుకేమి ఉపాయమమ్మ ॥గడియ॥

*ఛత్రపురమంటే బందరులోని గొడుగుపేట (2017లో ప్రచురించిన జావళీలు మొదటిభాగం సంపాదకుడు ఛత్రపురం అంటే ఒడిషా రాష్ట్రంలోని గంజాం జిల్లాలోని ఛత్రపురమని పొరపాటుగా భావించారు). వడ్లమన్నాటి నాగభూషణం, వేమవరపు*

# ఆనందలహరి

*తురగా రామన్న 17వ శతాబ్దపు కవి. ఆడిదము సూరకవి సమకాలికుడు. రామన్న పేరిట గట్టికావ్యం ఏదీ లేకపోయినా తిట్టుకవిత్వం బాగానే వుంది. 'రామకవిబొబ్బ పెద్ద ఫిరంగిదెబ్బ' అని ప్రసిద్ధి. కృష్ణా జిల్లాలోని బంటుమిల్లి గ్రామం ఈ కవికి అగ్రహారం. రామకవి చెప్పిన మూడు ప్రసిద్ధ చాటువులు –*

*పెండెల నాగికొప్పుపైఁ బెద్దికటిస్థలి గంగిగుబ్బచ*
*న్గొండలనుండు రామకవికుంజరుహస్తము క్రిందుఁ జేసె హా!*
*పండక బంటుమిల్లి యది పండిన నీ కసుమాలధారుణీ*
*మండలనాథుఁ బోలు నొక మానవమాత్రుని వేఁడఁబోవునే?*

*చూడఁగ నల్పుగాని పరిశోభిత దివ్యకురంగనాథ మే*
*జాడను రాజయోగ్యమగు జవ్వని నల్లని మేనిసంచుతో*
*డాడగ రాదుగా! రతిరహస్య మెరింగిన జిత్తసంభవ*
*క్రీడలఁదేలి చూడవలె గేదగి గంగి విచిత్రవైఖరుల్*

*భూతలమందు ధాతకు నపూజ్యత గల్గెను రెంట మూఁట భా*
*గోతుల బుచ్చిగాని కొకకొంచ మనంగగృహంబు సేయమిన్*
*భీతకురంగనేత్రయగు పెండెల నాగికి మర్మజాత సం*
*ఘాతము లుంచినందుకును గంగిని నల్పొనరించినందుకున్*

*వీటిని వనరుగా గ్రహించి మల్లాదివారు ఆనందలహరి కథనల్లారు.*

తురగా రామన్నగారు యింటికి ఎదురుగుండా ఉన్న లోగిలి అరుగుమీద కూర్చున్నారు.

ఆ అరుగు, ఆయనకు ఒక్కడికే హక్కుభుక్తం.

దారిని పోయేవా రెవరైనాసరే ఎదుట నిలవబడి, మాట్లాడిపోవడమే కాని, సరసను కూర్చునే సాహసం చేయరు.

కారణం వారిమీదున్న గౌరవం.

మరిన్నీ వారి గడుసుదనం.

మనిషి, చక్కనివాడు, చాలినవాడు.

ఎందుకో ఒకందుకన్నా, ఎవరికీ చేజాపవలసిన అవసరం లేనివాడు. ఎవరి అవసరానికన్నా, అక్కరకు వచ్చేవాడు.

సాధారణంగా ఎక్కడికీ కదలడు; ఎన్నడో కాని, అదన్నా దేవకార్యమైతేనే. ఏ ఊరూ పోవడం అంటూ లేదు. ఆదన్నా సకృత్.

ప్రొద్దునా, సాయంకాలమూ, ఊరి శివారున, అంటే, ఓ మైలులోపే అనుకోండి, ఉన్న తమ తోటలోకి పోవడం.

ఆ బావిదగ్గర స్నానం చేయడం, కాస్సేపు మామిడితిన్నెమీద కూర్చుని, ఏ కృష్ణో; రామో అనుకోవడం, మరో కాస్సేపు గోవు వెన్ను నిమురుతూ దాన్ని మాలిమి చేయడం, దాని తువ్వాయితో పసిపిల్లడల్లే గంతులువేస్తూ ఆడుకోవడం.

ఈలోగా తోట కనిపెట్టుకుని ఉన్న వెంకన్న, పాలు దీసి తనకో పాలుంచుకుని, మిగిలినవి వారికి అందీయడం, అందులో సాపాలు బాదమాకు దొన్నెలో ఉంచుకుని, యీశాన్యంగా మారేడు వృక్షం క్రింద ఉన్న పుట్టలో పోయడం, 'నాగేంద్రుడా, వచ్చి, నీ అనుష్ఠానం కానిచ్చుకోవయ్యా!' అని మ్రొక్కడం.

ఓ పది అంగలు వెనక్కువేసి, అక్కడున్న తులసి మొక్కల దగ్గర ఏకపాదాన నిలుచుండి, పుట్టలో నాగేంద్రుడు బయటికి వచ్చి, సూర్యనమస్కారం చేసి, మళ్లీ పుట్ట జేరుకునేదాకా, తానూ సూర్యభగవానుడికి ఆంజలిపట్టి అలాగే

# గంగాలహరి

**అ**లా కదిలిన బండి తన ఊరు చేరుకుని, టేషన్ తనకోసమే అక్కడ కట్టించారనే లక్ష్యం లేకుండా, ఓ ఫర్లాంగు దాటిపోయి, అక్కడ నిక్కి నీలుగుతూ ఆగింది. అది దానికి నిత్యకృత్యం. అక్కడనుంచి గ్రామంలోకి అడ్డత్రోవ. పట్టుమని పది బారలుండదు! దిగేవాళ్లు అక్కడే దిగడం పరిపాటి. చేతనున్న టిక్కట్టు పట్టాలపక్కను పచ్చజెండా ఊపేందుకు గూటిలో కూర్చునే సరయ్య చేతికిచ్చి పోవచ్చు. దిగవలసిన వారు దిగిపోయిన తరువాత, బండి నడిపించేవాళ్ళు మొగదల చేలోఉన్న కాయాకసరూ, కూరానారా కోసుకున్న తరువాత, ఓ కూత వేసి, వెనక్కి అడుగేసి, టేషన్‌లో అప్పుడే వచ్చి ఆగినట్టు ఆగి, పొగలు గ్రక్కి, యిబ్బడిగా కూతబెట్టి, ముందుకు సాగిపోతుంది.

తాను చేనుగట్టుచ్చుకుని, కోమటి చెన్నయ్య మిరపచేనికి అడ్డంపడి, కరణంగారి బావమరది ఘంటయ్యగారి వంగతోట చుట్టు తిరిగి, మట్టిరోడ్డెక్కాడు. నడుస్తూనే ఓ పది వంగపిందెలు గిల్లుకున్నాడు. మట్టిరోడ్డుకు యీ చెంపనే పెరుగుతోటకూర మళ్లున్నాయి. మొక్క నవనవలాడుతూ ఉంది. ఆ మెరాబా అంతా గాజుల వెంకటసామిది. వాడి కొడుకు బస్తీకి వేసుకెళ్లేందుకు మోపు కడుతున్నాడు.

"ఏం మావోఁ – పంచకట్టి బండెక్కి పానకం తాగబోయినావంట... మాంచి గుమాయింపు మీదుండావ్. నిన్న రేతిరి ఏడనన్నా మల్లెపాదుకాడ తొంగున్నావా?" అన్నాడు దిప్పకాయ...

"సంజవేళకే వద్దామంటే బండందలేదురా!"

"సంబరంలో ఉండావేమో... సంజబండందుతుందా? –మావోఁయి, మనూరి మరేద దక్కించావులే... పద ఊళ్లోకి... మనోళ్లందరూ బాజాబజంత్రీలతో కాసుకుండారులే... మేళం ఓయించేత్తారు.

మరే మావోఁయి, ఎల్లకాలం నన్నిట్టానే కూరాకు పెరుకుతూ కూకుండ మంటావా? నీవు మనువు ఒల్లకపోతే మానె – ఏ పోరగత్తెనో పెంపకం సేసుకొని దేవుడిమాన్నెం పక్కదల్లె, ఆ మూడు కుంటలూ మాకు అరణమియ్యరాదూ... సేనిస్తానంటే... బాపనపిల్లయినా సరే ఒల్లుకుంటా! అట్టాగని మా ముసిలోణ్ణి ఊ అనిపిస్తాగా... సఁయే!..."

"సఁయే... ఒరే రంగాయ్.... లాల్ సాయిబెక్కడున్నాడ్రా...?"

"బస్తీకి పోబోతుండాడు. జాంకాయలు కావిడేసుకుంటుండాడు. నీ కెదరవచ్చు. ఒకేళ ఉల్లిపాలెం డొంకను బోతడేమో. అటో అడుగెయ్. దారిలో తగలచ్చు."

డొంకంబడి పదికావిళ్లు పోతున్నాయ్. పదమేసుకుంటూ సాయిబు చివరున్నాడు. తన్నుచూసి, "ఏం లింగయ్యా! ఈ గాడీకి వచ్చావా?" అన్నాడు ఆ ఊపుమీదే. తాను చెయ్యెత్తి సైగచేసి ఆపి, "సాయిబూ... మనకో లక్ష మల్లెపూలూ, ఒక్క వెయ్యి గులాప్పూలూ, ఓ రూపాయికి దవనం... ఓ వీశెడు మంచిగంధంబిళ్ల కావాలి. ఈ పూటే చెప్పి బజానా యియ్యి... నీవు రాత్రికి అక్కడే దిగబడు. పది కొట్టేప్పటికల్లా యిక్కడుండాలి. రాఘవయ్య కొట్టుమీదికెళ్లి ఓ మాంచి సెంటుబుడ్డి; యీ పాటిది ఖరీదెంతైనా సరే...తీసుకో. ఓ వెయ్యి ఊదొత్తులూ.... రెండు సీసాలు పన్నీరూ; చెప్పినవన్నీ గుర్తుంటాయా? ఏదీ చెప్పు ... ఆఁ...అంతే... ఏ ఒక్కటి మరచిపోయినా మళ్లీ నీవే పోయిరావాలి! మాంచి సరుకట్టుకురా... ఇంద లెఖ్ఖ పట్టుకెళ్లు ... కురదలా[1] పడితే పంపుదాం..."

"లింగయ్యా, ఒక్క ముసిలీ కంచెన్[2] కోసం కావ్దీ సర్కా కావాలా?"

"ఎబ్బె....గుళ్లో ఉత్సవం కాదూ...అలంకారానికి."

---

**1.** బకాయి పడిన మొత్తం **2.** సాని (ఉర్దూ పదం)

# వినవేడుక

శ్రీకృష్ణుడు జన్మించిన దెక్కడ?

అలనాడు మధురలో.

మానాడు, మా కనులముందు, మా బందరులో గొడుగుపేటలో, గొల్లగూడెంలో.

అప్పటి సర్కారువారికి యిప్పటి ప్రభుత్వ ఆసాముల కున్నటువంటి చారిత్రాత్మక పరిజ్ఞానం, ప్రగతిశీలం మస్తుగా లేని కారణానో, ఏమో గొల్లవారిని యాదవులను చేయకుండా, వారంతకు ముందు తరతరాలుగా బ్రతుకుతూన్న తీరునే బ్రతుకనిచ్చారు.

ఆ గొల్లగూడెంలో, ఓ తగుపాటి గుడిసెలో, ఓ వెర్రిగొల్లాడి కడుపున, అప్పటికి పద్దెనిమిదేళ్లనాడు ఓ ఆడపిల్ల పుట్టింది. తెలివితేటల్లో వాళ్ల అయ్యే, మెరుగనిపించింది. పిల్ల చిలకలాగుండేది. పొద్దస్తమానం నవ్వుతూ ఉండేది. క్షణానికో నవ్వు నవ్వేది. దీన్ని చూసి తీరుబడి ఉన్నపుడల్లా వీళ్ల అయ్య నవ్వేవాడు. ఆ నవ్వు ఆ నోటా ఆ నోటా కమ్ముకుపోయేది ముప్పొద్దులా, గూడెం అంతా! ఆ నవ్వులు మా పేటలో వాళ్లకి గుమ్మపాలు!

వాళ్ల అయ్య పేరు చెన్నయ్య, చెన్నుగాడంటే కాని, తెలియదు. మనిషి మాంచి ఉతారుగా ఉండేవాడు. చేతి కందినంత మేరా నామాలు పెట్టుకునేవాడు. పచ్చగా కందిపోయి ఉండేవాడు. మెత్తగా మాట్లాడేవాడు.

అప్పటికే దేశవ్యాప్తమై ఉంటూన్నా పాలల్లో నీళ్లు కలిపే ప్రక్రియ వీళ్లు అజ్ఞానులు కావడంతో తెలిసిరాలేదు. వాళ్లు పిండినా, మేం పుచ్చుకున్నా అవి సిసలుగా పాలే, అలాటి పాలు పుచ్చుకున్న వాళ్ల పాలిట దైవం ఎందుకుండదట!

ఈ చెన్నుగాడు సుద్దులు చెప్పడంలో మొనగాడు. వాడి నోరు క్షణం ఊరుకుండేది కాదు. ఎప్పుడూ కృష్ణుడి పేరు రాపాడుతూనే ఉండేవాడు. అడగని వారిది పాపం. కృష్ణలీలలు త్రవ్వి తలకెత్తేవాడు. ఎదుట వినేందుకు మనిషి లేడో ఏదుంటే దానికి చెట్టయినా, పుట్టయినా సరే, కృష్ణకథామృతం ఉగ్గుపట్టేవాడు పిచ్చిసన్యాసి!

వాడి కూతురు ముత్తెం (వాడిని "వాడు" అనడం ఏడుకొండలవాడిని "వాడు" అన్నట్టే. కాని పప్పువణ్ణం వంటబట్టిన, బాపన తలబిరుసుతనం కాదు.) అందరూ ముత్తెమంటే ముత్తెం అనేవారు – పెట్టుడు పేరు యశోద అయినా.

పిల్లకు యీడొచ్చి, మిటారింపొచ్చింది. వచ్చినా, తన మానాన నవ్వుల్లో పడి ఉండేది. కాని, ఆ నవ్వు నాలుగిందాలు కాలేదు. అనవాయితీగా ఓరచూపులు చూచే ఏ మగరాయుడు కానీ, ముత్తెంవంక పరకాయించి చూసిన పాపాన పోందే! ఆ మనిషిని పరకాయించి చూడటానికి ఎవరికి తరం?

కాని ఎవరికి ఆలవికానిపని ముత్యానికి అతిసులువు. అదేమిటంటారా? మిట్టమధ్యాహ్నం, రెండుజాముల వేళకు ఫిరంగి వేసే వేళ, ఆరుబయట నిలుచుని సూర్యభగవానుడి వంక ఒక్క అరఘడియ పాటు చూసేది. అది ఎవడి తరం? మొగానికి ఎండ కొట్టేది కాదు. పిల్లది కసుగందేది, కాదు. అంతసేపూ నీడలో ఉన్నట్టే ఆ చూపు చల్లగా ఉండేది.

ఆ ఏడు పిల్లకు మనువు చేద్దామనుకున్నారు కులపు వాళ్లందరూ కలసి. చెన్నుగాడికి యింటిజోలి, జోక్యం ఎన్నడూ లేదు. వాడి పెళ్లాం లక్ష్మాయి. సహలమూ దిద్దుకుపోయేది. దాని తమ్ముడి కొడు కొహడున్నాడు. వీళ్ల మందలోనే పెరిగేవాడు.

## 1. నిలచితి నీ నీడలోనే

పల్లవి : నిలచితి నీ నీడలోనే నిలిపితి ప్రాణాలు నీ మీదనే
చేకొనరావ! ఓ దేవ! ఈ సేవ! ॥నిలచితి॥

నమ్మితి నీ పాదములనే నుడివితి సతతము నీ నామమే
రాధను గాన! నీ దాన! నీ యాన! ॥నిలచితి॥

వెతికితి బృందావనిని వేచితి యమున తటిని
రావగదేల! ఓ బాలగోపాలా! ॥నిలచితి॥

ఊదుము పిల్లన గ్రోవి వినిపించుము వేగమె
అమృతసరళి! ఆ రవళి! ఓ మురళి! ॥నిలచితి॥

నవనీతచోరువు నీవే నేడిక రేపల్లె రాగూడదా
ఓ గిరిధారి! ఒక సారి! ఈ దారి! ॥నిలచితి॥



## వివికె విజయనగరం సానివారి వద్ద
## సేకరించిన పాటలు

1. నిన్నె కోరియున్నది నను విన్నపము సేయమన్నది
పొన్నపూల రవికతో దాని పొందితే సుఖమన్నది

లేమ బంగరుబొమ్మరా అది లేత మామిడిమొగ్గరా
కామశాస్త్రము చదివెరా కలికి పలుకుల కొలికిరా

మాటలకు నెరజాణరా సయ్యాటలు దా నేర్చెరా
మాటి మాటికి దలచురా మాణిక్యముల మూటరా

2. ఏరా సామి సరసకు మరిమరి పిలిచితే పలుకవేమిరా
ఏరా చిన్ననాటి చెలిమి కోరి యున్నదానరా

నాతో పంతమేల జేసెదవురా నీ చెంత చేరియున్నదాన

ఏరా కామశాస్త్ర నిపుణుడవని తలచినానురా
నాతో కయ్యమేల జేసెదవురా నీ పొందే గోరియున్నదాన

*(ఈ రెండు పాటలు విజయనగరం మద్దెల పోతప్పడుగారి పెదరాముడు పాడగా వ్రాసుకొన్నవి. వీరి పరిచయం నాకు కలిగింది ఒమ్మి రామకృష్ణ ద్వారా.)*



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Keligopalam**

* * *